ఘనంగా కేసీఆర్ పుట్టిన రోజు వేడుకలు

కోటగిరిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ శ్రేణులు

బోధన్‌లోని ప్రభుత్వ దవాఖానలో పండ్లు పంపిణీ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

ఆర్మూర్‌లో హనుమాన్ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కమ్మర్‌పల్లిలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బాజిరెడ్డి గోవర్ధన్ నివాసంలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్ అధినేత సీఎం కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను బీఆర్ఎస్ శ్రేణులు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో కేక్‌లు కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పలు చోట్ల పండ్ల పంపిణీ, అన్నదానాలు చేపట్టారు. తెలంగాణ రాష్ట్ర సాధనకు, సీఎం హయాంలో చేపట్టిన అభివృద్ధి గురించి కొనియాడారు. రూరల్ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ జన్మదిన వేడుకలను నాయకులు నిర్వహించారు.
– నమస్తే తెలంగాణ యంత్రాంగం, ఫిబ్రవరి 17

సిరికొండ మండలం చీమన్‌పల్లిలో...

సారంగాపూర్ జడ్పీ హైస్కూల్‌లో పరీక్ష అట్టలు పంపిణీ చేస్తున్న నాయకులు

వేల్పూర్ పార్టీ కార్యాలయంలో..

చందూర్‌లో...

బాల్కొండ మండల పార్టీ కార్యాలయం వద్ద..

భీమ్‌గల్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు

ఎడపల్లిలో కేక్‌కట్ చేస్తున్న ఎంపీపీ శ్రీనివాస్, పార్టీ నాయకులు

మోకన్‌పల్లి కస్తూర్బాగాంధీ బాలికల విద్యాలయంలో..

నందిపేట్‌లో ఆలయంలో పూజలు చేస్తున్న నాయకులు

రెంజల్ దవాఖానలో కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

మోర్తాడ్ బీఆర్ఎస్ కార్యాలయం వద్ద ..

ఇందల్వాయిలో కేసీఆర్, బాజిరెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొన్న బీఆర్ఎస్ శ్రేణులు

డిచ్‌పల్లిలో..

ధర్పల్లిలో..

జక్రాన్‌పల్లిలో..

వర్ని మండలంలోని సేవాలాల్ తండాలో జగదాంబ దేవి, సేవాలాల్ మహరాజ్ ఆలయ 9వ వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించారు. డీసీసీబీ చైర్మన్ పోచారం భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పోచారం సురేందర్‌రెడ్డి హాజరై పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు.
– వర్ని, ఫిబ్రవరి 17

నేడు విద్యార్థులకు అవగాహన సదస్సు

బోధన్, ఫిబ్రవరి 17: 'ఇంటర్ తర్వాత విద్యావకాశాలు' అంశంపై కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ, నమస్తే తెలంగాణ దిన పత్రిక, తెలంగాణ టుడే ఆధ్వర్యంలో బోధన్ పట్టణంలోని ఉషోదయ జూనియర్ కళాశాలలో ఆదివారం అవగాహన సదస్సును నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు సదస్సు ప్రారంభమవుతుందని కేఎల్ డీమ్డ్ యూనివర్సిటీ ప్రతినిధులు తెలిపారు. ఇంటర్మీడియెట్ అనంతరం ఉన్నతవిద్య కోసం ఉన్న అనేక అవకాశాలను వక్తలు విద్యార్థులకు వివరిస్తారని పేర్కొన్నారు.

సొసైటీ తాత్కాలిక చైర్మన్‌గా చిన్నారెడ్డి

సిరికొండ, ఫిబ్రవరి 17 : సిరికొండ పీఏసీఎస్ తాత్కాలిక చైర్మన్‌గా నాయిడి చిన్నారెడ్డిని డీసీవో శ్రీనివాస్‌రావు ఆదేశాల మేరకు నియమిస్తున్నట్లు సీఈవో మహ్మద్ అలీ తెలిపారు. ఈనెల 9న చైర్మన్ గంగారెడ్డి, వైస్‌చైర్మన్ ప్రకాశ్‌పై 10 మంది డైరెక్టర్లు అవిశ్వాస తీర్మానం చేపట్టగా.. పదవులు కోల్పోయారు. అదే రోజు చైర్మన్ ఎన్నిక ఉండగా.. గంగారెడ్డి హైకోర్టు నుంచి మధ్యంతర ఉత్తర్వులు తీసుకురాగా.. ఈనరెల 16 వరకు ఎన్నికల ప్రకటన ఆపివేశారు. సొసైటీ డైరెక్టర్ల కోరిక మేరకు తాత్కాలిక చైర్మన్‌గా నాయిడి చిన్నారెడ్డిని నియమించినట్లు పేర్కొన్నారు.

మున్సిపల్ కమిషనర్‌కు సన్మానం

ఆర్మూర్‌టౌన్, ఫిబ్రవరి17: పట్టణ నూతన కమిషనర్ రాజును బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు పూజ నరేందర్ ఆధ్వర్యంలో సన్మానించారు. పార్టీ నాయకులు పాల్గొన్నారు. బదిలీపై వెళ్తున్న కమిషనర్ ప్రసాద్ చౌహాన్‌ను, నూతన మున్సిపల్ కమిషనర్ రాజును మెప్మా అధికారులు, సిబ్బంది సన్మానించారు. కార్యక్రమంలో టీఎల్ఎఫ్ అధ్యక్షురాలు నీలిమ, సీసీలు రాజలింగం, సంతోష్, ఆర్పీలు అరుణ, అన్నపూర్ణమ్మ తదితరులు పాల్గొన్నారు.

సంక్షిప్తంగా..

- డిచ్‌పల్లి, ఫిబ్రవరి 17 : మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో రవీందర్ పంచాయతీ కార్యదర్శులు, ఉపాధిహామీ సిబ్బందితో శనివారం సమావేశం నిర్వహించి మాట్లాడారు. గ్రామాలను శుభ్రంగా ఉంచాలని, తాగునీటి ఎద్దడి తలెత్తకుండా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు ఆదేశించారు. ఉపాధి పనులకు సంబంధించి ఉపాధి హామీ సిబ్బందికి సూచనలు చేశారు.
- ఇందల్వాయి, ఫిబ్రవరి 17 : ఇందల్వాయిలోని ఓ పేద ముస్లిం కుటుంబానికి చెందిన యువతికి వివాహం కుదరగా.. మాజీ ఎంపీపీ ఇమ్మడి గోపి శనివారం ఆర్థిక సహాయం అందజేశారు. రూ.10 వేలతోపాటు 50 కిలోల బియ్యాన్ని అందజేశారు.
- ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 17 : బీజేపీ ప్రభుత్వం ప్రీపెయిడ్ విద్యుత్ మీటర్లు తీసుకువచ్చే ఆలోచన విరమించుకోవాలని డిమాండ్ చేస్తూ జిల్లా విద్యుత్ కేంద్ర కార్యాలయంలో పీవో పోశెట్టికి సీపీఐ నాయకులు శనివారం వినతిపత్రాన్ని అందజేశారు.
- ఖలీల్‌వాడి, ఫిబ్రవరి 17 : బీసీల బలోపేతానికి రాష్ట్ర ప్రభుత్వం చేపడతామన్న కులగణన త్వరగా చేపట్టాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎనుగందుల మురళి శనివారం ఒక ప్రకటనలో కోరారు.
- ధర్పల్లి, ఫిబ్రవరి 17 : మండలంలోని రేకులపల్లి, రామడుగు ప్రాంతాల నుంచి ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై వంశీకృష్ణారెడ్డి శనివారం తెలిపారు. ట్రాక్టర్లను సీజ్ చేసినట్లు పేర్కొన్నారు.
- మాక్లూర్, ఫిబ్రవరి17: మండల కేంద్రంలోని ఉర్దూ మీడియం పాఠశాలలో మండలంలోని ఆయా పాఠశాలల విద్యార్థులకు ఫిజికల్ సైన్స్, బయోసైన్స్ విభాగాల్లో శనివారం ఆన్‌లైన్‌లో టాలెంట్ టెస్టును గెజిటెడ్ హెచ్ఎం శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించారు. మొదటి ర్యాంకు మానిక్‌బండార్ విద్యార్థి మనోజ్ఞ, మదన్‌పల్లి విద్యార్థులు అర్జున్ ద్వితీయ ర్యాంకు, స్వేచ్ఛ తృతీయ ర్యాంకు సాధించారని టెస్ట్ ఇన్‌చార్జి ఉపాధ్యాయుడు సుదర్శన్ తెలిపారు.
- మాక్లూర్, ఫిబ్రవరి17:మాదాపూర్‌లోని ఐఎంఎల్ డిపో కార్యాలయంలో ఎక్సైజ్ ఎస్సైగా విధులు నిర్వహిస్తున్న సుదర్శన్ కామారెడ్డి జిల్లాకు బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో ఆర్మూర్ ఎక్సైజ్ కార్యాలయంలో విధులు నిర్వహిస్తున్న ప్రమోద్ చైతన్య ఇన్‌చార్జిగా శనివారం బాధ్యతలు స్వీకరించారు. వీరిని డిపో మేనేజర్ కనకయ్య, కార్మికులు, ఎక్సైజ్ సిబ్బంది సన్మానించారు.
- బాల్కొండ, ఫిబ్రవరి 17: స్థానిక శ్రీవెంకటేశ్వర హైస్కూల్‌లో సరస్వతి దేవీ విగ్రహ ప్రతిష్ఠాపన 23వ వార్షికోత్సవాన్ని శనివారం నిర్వహించారు. పట్టుచీర, బంగారు నగలతో అమ్మవారిని అలంకరించి పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం చేశారు.
- వేల్పూర్, ఫిబ్రవరి 17: వేల్పూర్ తహసీల్దార్‌గా బాధ్యతలు స్వీకరించిన సరితను మండలంలోని మీసేవ కేంద్రాల నిర్వాహకులు శనివారం సన్మానించారు.
- నవీపేట, ఫిబ్రవరి 17: జన్నెపల్లి ఎస్ఎస్ఆర్ స్కూల్లో ప్రీ- ప్రైమరీ టైనీ స్పార్క్స్ వార్షికోత్సవాలు శనివారం రాత్రి నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఇండియన్ మెడికల్ అసోసియేషన్ కార్యదర్శి, నిజామాబాద్ డివిజన్ రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్ వైద్యుడు శ్రీశైలం హాజరై మాట్లాడారు. ఆ విద్యా సంస్థల చైర్మన్ మారయ్యగౌడ్, సీఈవో హరితగౌడ్, ప్రిన్సిపాల్ భాస్కర్ పాల్గొన్నారు.
- రెంజల్, ఫిబ్రవరి 17: స్థానిక తహసీల్దార్‌గా ఎం.ఏ కలీమ్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. ఆయన జక్రాన్‌పల్లి మండలం నుంచి బదిలీపై వచ్చారు. ఇక్కడ పనిచేసిన రాంచందర్ నుంచి బాధ్యతలు తీసుకున్నారు.
- సిరికొండ, ఫిబ్రవరి 17 : చీమన్‌పల్లిలో బొల్లం వెంకన్నకు చెందిన పాడి గేదె శనివారం ఉదయం విద్యుత్ షాక్‌తో మృతిచెందింది. పొలంలో మేత మేస్తుండగా.. బోరుమోటరు వైరుకు విద్యుత్ సరఫరా అయ్యి మృతి చెందిందని, గేదె విలువ దాదాపు రూ.80 వేలు ఉంటుందని బాధిత రైతు తెలిపాడు. తనకు విద్యుత్ శాఖ అధికారులు పరిహారం చెల్లించాలని కోరారు.

PUBLIC NOTICE

General public are hereby informed that my client **M/S Shriram Finance Ltd, Armoor Branch, Dist. Nizamabad** agreed to accord Loan to Borrower: **Bandari Sambaiah S/o Bandari Guruvaiah,** Age 40 Yrs, Occ: Business, R/o H.No.7-68, Ankapoor (V) Armoor (M), Nizamabad (Dist) on mortgage of the schedule referred plot property of Eerla Manjula W/o Gopal. The above prospective loanee agreed to create first charge against schedule property mentioned below in favor of my client company. If any person having any title, claim, or objection of whatsoever nature may put forth their claims before me within **7 days** of this notice. The objections raised afterwards shall be deemed to be "Waived and not binding on my client Company and my client shall proceed further for according above loan by Mortgage of the schedule property.
Hence this notice

SCHEDULE OF THE PROPERTY

That the Tin Shed Roofed House bearing No.8-84/1 constructed in Open Plot No.2 Survey No.490 (490/ఉ,ఉ,ఓ,జె,పి) and 491(ఎ,పి,జి) admeasuring total site area of plot: 1404.00 Sq.fts or 156.00 Sq. Yds or 130.43 Sq.Mtrs out of which Tin Shed plinth area 528.00 RFT or 49.05 Sq.Mtrs situated at Ankapoor Village Armoor Mandal, Nizamabad District, within the limits of Gram Panchayat Ankapoor under the jurisdiction of Regn.Sub Dist Armoor and Regn.Dist Nizamabad (Subject matter to the Regd. Sale Deed Doct No.6264/2021 Dt. 27.08.2021 SRO Armoor)

Bounded as below: North: Plot No.3 **South:** Plot No.1 **East:** Existing 40'-0" wide Road **West:** Plot No.8

Sd/- R.JAGADISHWER RAO, Advocate
Subhashnagar, Nizamabad.Cell:98480 94409.

విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన

కంఠేశ్వర్/ డిచ్‌పల్లి, ఫిబ్రవరి 17 : నగరంలోని తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ గర్ల్స్ స్కూల్ అండ్ జూనియర్ కళాశాలలో మహిళా శిశు దివ్యాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో బేటీ బచావో – బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా విద్యార్థినులకు శనివారం పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఏఆర్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రటరీ, సైకాలజిస్ట్ శిరీష హాజరై జీవన నైపుణ్యాలు, మానసిక ఆరోగ్య పరిస్థితులు, ఒత్తిడిని ఎలా తట్టుకోవాలి, నేర్చుకున్న దానిని పరీక్షల సమయంలో ఎలా వ్యక్తపరచాలి, కమ్యూనికేషన్ స్కిల్స్ తదితర అంశాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో డీహెచ్ఈడబ్ల్యూ జిల్లా మిషన్ కో–ఆర్డినేటర్ స్వప్న, స్పెషలిస్ట్ ఇన్ ఫైనాన్స్ లిటరసీ పుష్ప, ఇనిస్టిట్యూట్ ప్రిన్సిపాల్ ఫెబా క్రిస్టినా తదితరులు పాల్గొన్నారు.

డిచ్‌పల్లి మండలం సుద్దపల్లి గురుకుల పాఠశాలలో విద్యార్థినులకు రాజ్యాంగ మౌలిక అంశాలపై అవగాహన కల్పించారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నర్రా రామారావు హాజరై సెక్యులరిజం, ఫెడరలిజమ్, జ్యుడీషియల్ రివ్యూ తదితర అంశాలపై అవగాహన కల్పించారు.

విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న సైకాలజిస్ట్ శిరీష

నాయకులకు, కార్యకర్తలకు అండగా ఉంటా..

■ రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్

సారంగాపూర్, ఫిబ్రవరి 17 : రూరల్ నియోజకవర్గంలోని బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు అండగా ఉంటానని రూరల్ మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్ అన్నారు. హైదరాబాద్‌లోని నివాసంలో బాజిరెడ్డి గోవర్ధన్‌ను రూరల్ నాయకులు శనివారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అధికారం కోల్పోయామని అధైర్యపడొద్దని, ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకు సాధ్యం కానీ ఆరు గ్యారెంటీ హామీలిచ్చి, ప్రజలను మభ్యపెట్టి కాలయాపన చేసేందుకే ప్రాధాన్యమిస్తుందని అన్నారు.

బాజిరెడ్డి గోవర్ధన్‌కు కేక్‌ను తినిపిస్తున్న రూరల్ నాయకులు

బాల్యవివాహాన్ని అడ్డుకున్న అధికారులు

ధర్పల్లి, ఫిబ్రవరి 17 : మండలకేంద్రంలో బాల్యవివాహాన్ని చైల్డ్‌లైన్, ఐసీడీఎస్ అధికారులు శనివారం అడ్డుకున్నారు. 16 సంవత్సరాల బాలికకు జక్రాన్‌పల్లికి చెందిన యువకునితో వివాహం జరిపించేందుకు అన్ని సిద్ధం చేసుకోగా.. సమాచారం అందుకున్న అధికారులు పెండ్లిని అడ్డుకున్నారు. బాలిక తల్లిదండ్రులు, కులపెద్దలకు కౌన్సెలింగ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ బుజ్జి, చైల్డ్‌లైన్ ప్రాజెక్టు డైరెక్టర్ జ్యోత్స్న, పోలీసు సిబ్బంది ఉన్నారు.

108 అంబులెన్సు తనిఖీ

బాల్కొండ, ఫిబ్రవరి 17: బాల్కొండ 108 అంబులెన్సును హైదరాబాద్ క్వాలిటీ ఆడిటర్ ఫాయిజ్, జిల్లా ప్రాజెక్టు మేనేజర్ శ్రీకాంత్, సూపర్‌వైజర్ విజయేందర్ శనివారం తనిఖీ చేశారు. అందులోని పరికరాల పనితీరును పరీక్షించారు. 108 సిబ్బంది ఈఎంటీ ఎ.శ్రీకాంత్, పైలెట్ ఎం.శ్రీనివాస్‌ను వివరాలు అడిగి తెలుసుకున్నారు.

SRI SAI BABA TEMPLE
MADHAVANAGAR, NIZAMABAD (DIST)

E-PROCUREMENT TENDER NOTICE
Rc.No:09/ SSBT/ 2024
Dt:18-02-2024

eProcurement tenders are invited for **SUPPLY OF PROVISIONS** for a period of one (1) Year i.e., from **01.04.2024 to 31.03.2025** as detailed in tender schedules of Sri Sai Baba Temple, Madhava nagar, Nizamabad.

For details visit the below **website: https://tender.telangana.gov.in**

For further details, you may contact the devasthanam authorities on phone no: **9440871026**

Sd/- EXECUTIVE OFFICER
SRI SAI BABA TEMPLE,
MADHAVANAGAR, NIZAMABAD (DIST)

విద్యార్థులకు సైన్స్ ప్రతిభా పోటీలు

మోర్తాడ్/వేల్పూర్, ఫిబ్రవరి17: జాతీయసైన్స్ దినోత్సవాన్ని పురస్కరించుకుని మోర్తాడ్ బాలికల ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మండలస్థాయి సైన్స్ ప్రతిభా పోటీలు నిర్వహించారు. సుంకెట్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన శ్రీహిత ప్రథమ, దొన్కల్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన హారిక ద్వితీయ బహుమతి పొందారు. వేల్పూర్ మండలం కుకునూర్ ప్రభుత్వ పాఠశాలలో భౌతికశాస్త్ర ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభా పరీక్షలను నిర్వహించారు. పాఠశాలలోని సహస్ర (9వ తరగతి) ఆన్‌లైన్ ప్రతిభ పరీక్షల్లో ప్రథమ స్థానంలో నిలిచింది. ఈనెల 20న జిల్లా స్థాయిలో నిర్వహించనున్న పరీక్షకు విద్యార్థిని హాజరుకానుంది.

మోర్తాడ్ బాలికల ఉన్నతపాఠశాలలో విద్యార్థినులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

కుకునూర్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థినిని అభినందిస్తున్న ఉపాధ్యాయులు

దండిగుట్టలో పారిశుద్ధ్య కార్మికులను శనివారం కార్యదర్శి గౌతమి సన్మానించారు. తాజా మాజీ సర్పంచ్ శ్రీదేవికృష్ణరావు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ ధనంజయ, వార్డు సభ్యుడు చరణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.
– రెంజల్ , ఫిబ్రవరి 17

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319440-All

ప్లాట్లు కొనబడును

★హయత్ నగర్, పెద్ద అంబర్‌పేట్, పసుమాముల, రామోజీ, కోహెడ, సాగర్ పంపు, గుంతపల్లి, బాటసింగారం, తూప్రాన్‌పేట్, మల్కాపురం, పోచంపల్లిలో ప్లాట్లు కొనబడును. J.సుధాకర్ గౌడ్: 9948172307, 9390846522.
NT-313886

మద్యం (ఆల్కహాల్) మాన్పించబడును

★త్రాగుడు (ఆల్కహాల్) & సిగరెట్, గుట్కా మానండి, మాన్పించండి. త్రాగేవారికి తెలియకుండా ఆయుర్వేద మందుతో మాన్పించవచ్చు. సైడ్ ఎఫెక్ట్స్ లేవు. కేంద్రీయ ఆయుర్వేద. ఫోన్: 9652899899.
NT-319957

PLOT FOR SALE

★4 లక్షలకు 605 గజాలు కొంటే, ఎల్కట్రిక్ స్కూటర్ ఫ్రీ. ఈరోజే బుక్ చేయండి... గోవా టూర్ ఫ్రీగా వెళ్లండి. EMI రూ. 10,000/- ప్రతినెల లక్కీ డ్రాలో 121 గజాల ప్లాట్ ఫ్రీ. 9059354936.
NT-96617

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అయోధ్యలోని బాల రాముని సేవకు తెలంగాణ నుంచి కార్యకర్తలను పిలవగా.. ఉమ్మడి నిజామాబాద్‌కు చెందిన ఇల్తెం శంకర్, శంకర్ గౌడ్, లక్కపల్లి రాజు తదితరులు ఎంపికయ్యారు. ఈనెల 9న అయోధ్యకు వెళ్లిన వీరు.. 20న తిరుగు ప్రయాణం చేయనున్నారు.
– వర్ని, ఫిబ్రవరి 17

వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి..

మాక్లూర్, ఫిబ్రవరి17: మానిక్‌బండార్ వద్ద 63జాతీయ రహదారిపై శుక్రవారం అర్ధరాత్రి గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందినట్లు ఎస్సై సుధీర్ రావు శనివారం తెలిపారు. ఎస్సై కథనం మేరకు.. నిజామాబాద్ వైపు నుంచి ఓ కారు అతివేగంగా ఆర్మూర్ వైపు వెళ్తూ రోడ్డుపై నడుచుకుంటూ వెళ్తున్న గుర్తుతెలియని వ్యక్తి(40)ని ఢీకొట్టింది. తీవ్రగాయాలు కాగా ఆయన అక్కడికక్కడే మృతి చెందాడు. స్థానికుల ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని జిల్లా కేంద్రంలోని దవాఖానకు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై పేర్కొన్నారు.

డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి ఆకస్మిక మృతి

జక్రాన్‌పల్లి, ఫిబ్రవరి 17 : మండలంలోని మనోహరాబాద్‌కు చెందిన డెమోక్రటిక్ టీచర్ ఫెడరేషన్ (డీటీఎఫ్) జిల్లా కార్యదర్శి ఆర్.రాజన్న శుక్రవారం గుండెపోటుతో మృతిచెందాడు. శనివారం నిర్వహించిన అంత్యక్రియల్లో ఉన్నత విద్యామండలి చైర్మన్ లింబాద్రి, జిల్లా సాంఘిక సంక్షేమశాఖ సహాయ కార్యదర్శి రాజాగంగారాం, ప్రజాపంథా జిల్లా కార్యదర్శి ప్రభాకర్, ఏఐకెఎంఎస్ జిల్లా కార్యదర్శి దేవారాం, డీటీఎఫ్ ప్రతినిధులు పాల్గొన్నారు.

కల్యాణ మండపం నిర్మాణానికి భూమిపూజ

భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి

ఎడపల్లి, ఫిబ్రవరి 17 : ఎడపల్లి మండలం జానకంపేట్‌లోని లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ ప్రాంగణంలో నూతన కల్యాణ మండప నిర్మాణానికి శనివారం ఎమ్మెల్యే పి.సుదర్శన్‌రెడ్డి భూమిపూజ చేశారు. అంతకుముందు ఆలయంలోని మూల విరాట్టును దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. రూ.78లక్షలతో ఈ నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట నాయకులు ఉన్నారు.

రైల్వే సమస్యలు పరిష్కరించాలని వినతి

బోధన్ రూరల్, ఫిబ్రవరి 17: బోధన్ రైల్వే సమస్యలు పరిష్కారానికి కృషి చేయాలని కోరుతూ బోధన్ విద్యార్థి జేఏసీ నాయకుడు శివకుమార్ పట్టణంలోని ఆర్‌అండ్‌బీ గెస్ట్ హౌస్‌లో బోధన్ ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి శనివారం వినతి పత్రం అందజేశారు. కొన్నేండ్లుగా రైల్వే సమస్యలు పరిష్కరించాలని ఉద్యమాలు చేస్తున్నామని అన్నారు. రైల్వే స్టేషన్లలో మౌలిక వసతులు కల్పించేలా చూడాలని కోరారు. వస్తున్న రాయలసీమ ఎక్స్‌ప్రెస్ రైలుకు రైల్వే టికెట్లు అందించాలని కోరారు.